

సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 11 ఫిబ్రవరి 2026 పేజీలు 8


# మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం



**ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం**

**నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు జిల్లాలోని 6 మున్సిపాలిటీలకు పోలింగ్**

**ఓటుహక్కును వినియోగించుకోనున్న 3 లక్షల 9 వేల 97 మంది ఓటర్లు**

**ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించాం**

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ తెలిపారు.మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాలబావి వద్ద ఉన్న స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములో ఏర్పాటుచేసిన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముందుగా సిబ్బందితో మాట్లాడుతూ పోలింగ్ సిబ్బంది ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని, ఎలాంటి తేడా లేకుండా నిర్వహించాలని, అన్ని విషయాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పోలింగ్ మెటీరియల్ ను జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు .బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్, బ్యాలెట్ పేపర్ అకౌంట్, పిఓ డైరీ జాగ్రత్తగా రాయాలని ఆదేశించారు. పోలింగ్ రోజున ఉదయం (మిగతావార్త 2వ పేజీలో )

# నేడే పురపోరు

**ఎన్నికలకు సర్వం సిద్ధం చేసిన అధికారులు**

**పోలింగ్ కేంద్రాల వద్ద భారీ పోలీస్ బందోబస్తు**

**ఎన్నికలు సజావుగా నిర్వహించాలి: జిల్లా అబ్జర్వర్**

**ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి:కలెక్టర్,ఎస్పీ**



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికలకు జిల్లాలోని కోదాడ,సూర్యాపేట,నేరేడుచర్ల,తిరుమలగిరి, హుజూర్ నగర్ లో ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో ని 142 వార్డులలో ఎన్నికలు జరుగనున్నాయి. సూర్యాపేట జిల్లా కేంద్రం లోని బుధవారం జరిగే 48వార్డులలో మున్సిపాలిటీఎన్నికల్లో సజావుగా జరగాలని అబ్జర్వర్ జి.ఎస్ పాండా దాస్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్, జిల్లా ఎస్పీ నరసింహా తో పాటు తో పాటు ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను,స్ట్రాంగ్ రూమ్ కౌంటర్లను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఓటర్లు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల దాకా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల పోలింగ్ సిబ్బంది పి ఓ లు 165 మంది, ఏపీవోలు 165 మంది, మైక్రో అబ్సోవర్లు 165 మంది, వీరితో పాటు మున్సిపల్ వార్డు అధికారి పి ఎల్ వో, పోలీస్, ఆశ వర్కర్లు 16 మంది, రూట్ ఆఫీసర్లు 40మంది, ఆర్ఓ,ఏఆర్ఓలతోపాటుమున్సిపల్ అధికారులు సిబ్బంది, పాల్గొంటారని అన్నారు.1250 మందితో భారీ బందోబస్తును నిర్వహించామని అన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వెళ్ళి ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, (మిగతావార్త 2వ పేజీలో )

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు

**ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.**

**శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలి**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

జిల్లాలో జరుగనున్న మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు చోటు చేసు కోకుండా నిర్వహించేందుకు జిల్లాపోలీసు యంత్రాంగం పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. (వార్త 2వ పేజీలో )

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియని ప్రశాంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంత రావు

**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:**నేడు జరిగే మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సజావుగా ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం పోచంపల్లి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు.మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బంది కి ఎన్నికల సామాగ్రి పంపిణి నిమిత్తం మెటీరియల్ పంపిణి ప్రక్రియను , భోజనం,ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలోసిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలని, లైటింగ్, త్రాగునీరు, లంచ్, డిన్నర్ ఏర్పాట్లుబాగుండాలని, సిబ్బందిని, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు పోలింగ్ కేంద్రాలకు చేర్చుట గాను ఎస్కార్ట్ వాహనంతో వెళ్లాలని, బ్యాలెట్ బాక్స్ లు సరిగ్గా ఉన్నా యా లేవో సరిచూసుకోని సిబ్బందికి ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. పకడ్బందీగా పోలింగ్ జరగాలి, దానికి అనుగుణంగా జిల్లాలోని 6 మున్సిపాలిటీలో అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. పోలింగ్ సిబ్బంది కూడా పోలింగ్ కేంద్రానికి సంబందించి అన్ని సామగ్రిని ఇక్కడే పరిశీలించి జాగ్రతగా పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లాలి అన్నారు. బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియని ప్రారంభించాలి




.మంగళవారం రాత్రి పోలింగ్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు.ఓటర్ లు కూడా ఉదయమే పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలి, ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా మన జిల్లాలో 100 శాతం ఓటింగ్ నమోదు చేయాలి అని అన్నారు.ప్రతీ పోలింగ్ స్టేషన్ లో జరుగుతున్న పోలింగ్ తీరును నిశితంగా పరిశీలించాలని. ఏమైనా సమస్య లు గమనిస్తే.. వెంటనే తమ దృష్టి కి తీసుకురావాలన్నారు..అదే విధంగా జిల్లాఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి , తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రజలు సహకరించాలి

**ఉదయం 7 నుండి సాయంత్రం 5 వరకు ఎన్నికలు**
**ఏదేని గుర్తింపు కార్డుతో పోలింగ్ బూతుకు రావాలి**
**ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**
**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట, మేజర్ న్యూస్:** జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, ఓటర్లు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు పూర్తి చేశామని, జిల్లాలో సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీలో ఉదయం 7.00 గంటల నుండి పోలింగ్ ప్రారంభం అయి సాయంత్రం 5.00 గంటలకు ముగుస్తుందని తెలిపారుఈ నెల 11వ, తేది (బుధవారం) రోజున ఎన్నికల జరుగనున్న సందర్భంగా పోలింగ్ బూతుల వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకు నేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చే సమయంలో గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి అనగా ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటో కూడిన పోస్టు ఆఫీసు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, లేబర్ గుర్తింపు కార్డు, ఇండియన్ పాస్ పోర్టుతో జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, దివ్యాంగుల గుర్తింపు కార్డు అలాగే అధికారిక గుర్తింపు కార్డులు తదితర వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఓటు హక్కును నూరు శాతం వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణకు తొడ్పాటును అందించాలన్నారుజిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 141 వార్డులలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల



నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. పోలింగ్కట్టుదిట్టంగానిర్వహించేందుకు 446 పోలింగ్ అధికారులు, 446 ఏపీఓ, 1340 ఓపిఓ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సజావు నిర్వహణకు 51 మంది జోనల్ అధికారులు, 46 మంది రూట్ అధికారులు నియమించామన్నారు. స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు 10 ఎస్-ఎస్ టీ, 15 ఎఫ్ ఎస్ టీ, 7 వీవీటి, ఏటి 7బృందాలు ఏర్పాటు చేశామన్నారు. పోటీదారుల వ్యయ నియంత్రణకు 5 గురు ఏఇఓ లు, వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. 55 మంది మైక్రో అబ్జర్వార్లను నియమించినట్లు కలెక్టర్ అన్నారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు 46 బస్సులను సిద్ధం చేసనట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా,స్వేచ్ఛ, న్యాయబద్ధంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీలు జనరల్ అబ్జర్వర్ పాండదాస్ తో కలిసి ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీ లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించారు. వీరి వెంట ఆర్డిఓ వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు

**ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**
**శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలి**
**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లాలో జరుగనున్న మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. జిల్లా పరిధిలోని నల్లగొండ కార్పొరేషన్ తో పాటు ఆరు మున్సిపాలిటీలలో జరిగే ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా ఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఒక అడిషనల్ ఎస్పీ, ఆరుగురు డీఎస్పీలు, 29 మంది సీఐలు, 84 మంది ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బందితో కలిపి మొత్తం 1097 మంది తోపాటు 5 ప్లాటున్ల టిజిఎస్పీ పోలీస్ సిబ్బందిని నియమించి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు.ముఖ్యంగా ఈ నెల 11వ తేదీన ఒక కార్పొరేషన్ తో పాటు 06 మున్సిపాలిటీలలో 164 వార్డులో 473 పోలింగ్ స్టేషన్లలో జరగనున్న ఎన్నికల్లో 66 సమస్యాత్మక పోలింగ్ స్టేషనులను గుర్తించి, ఆయా పోలింగ్ స్టేషన్ పరిధిలో అదనపు బలగాలు, 07 స్ట్రైకింగ్ ఫోర్స్,14 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 47 రూట్ మొబైల్ పార్టీలు, 08 ఎస్ఎస్టి టీంలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనాచిన్నపాటి సమస్య తలెత్తినా అక్కడికక్కడే పరిష్కరించే విధంగా ముందస్తు చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలను కట్టడి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని జిల్లా ఎస్పీ తెలిపారు. గత ఎన్నికల్లో గొడవలు, కేసుల్లో ఉన్న నేర చరిత్ర కలిగిన వ్యక్తులు మరియు రౌడీ షీటర్లను గుర్తించి జిల్లా వ్యాప్తంగా 333 మందిని బైండోవర్ చేయడంతో పాటు, వారి కదలికలపై నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి



ఎవరైనా గొడవలకు గానీ, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు గానీ పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున, ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లోకి మొ బైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంటను ప్రేరేపించే వస్తువులు తీసుకురావడానికి అనుమతి లేదని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 (బి.ఎన్.ఎస్.ఎస్) సెక్షన్ అమలులో ఉంటుందని, కావున నలుగురు కంటే ఎక్కువమంది గుంపులుగా ఉండరాదని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల పరిధిలో ఎవరూ ఉండకూడదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలింగ్ కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాలలో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెట్టే ఉద్దేశంతో నగదు, మద్యం లేదా ఇతర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చట్టబద్ధమైన చర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. కావున జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసు యంత్రాంగానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలకు వెళుతున్న సిబ్బంది

**నల్గొండ జిల్లా బ్యూరో మేజర్ న్యూస్:**నూతనంగా ఏర్పడిన నల్గొండ కార్పొరేషన్తో పాటు ఆరు మున్సిపాలిటీలకు బుధ వారం ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ నిర్వ హించనున్నారు. నల్గొండ కార్పొరేషన్ ఎన్ని కతో పాటు 6మున్సిపాలిటీలకు పోలింగ్ జరగనుంది. మిర్యాల గూడ, నందికొండ, హాలియా, దేవరకొండ, చిట్యాల, చండూర్ మున్సిపల్ ఎన్నికల పోలిం గ్ కు బ్యాలెట్ పెట్టెలతో మంగళవారం సాయంత్రం సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. జిల్లా పరిధిలో 161 వార్డులకు గాను 473 పో లింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మూడు లక్షల 9 వేల 97 మంది ఓటర్లు మున్సిపల్ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. గాను జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేసింది.






# మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

**(మొదటిపేజీ తరువాయి)**

6:45 గంటలకు ఏజెంట్ల ఎదురుగా బ్యాలెట్ బాక్స్ ను తెరవడం చేయాలన్నారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ నెల 11 న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు, జిల్లాలోని 6 మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, 161 వార్డులకు సంబంధించి 473 పోలింగ్ కేంద్రాలలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరగనుందని హాలియా మున్సిపాలిటీ లోని 10 వ వార్డు ఎన్నిక ఏకగ్రీవం అయినందున అక్కడ ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు. 3 లక్షల 9వేల 97మంది ఓటర్లు మున్సిపల్ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకొనున్నారని, ఇందుకుగాను ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించామని, ఓటరు చీటీలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సవ్యంగా నిర్వహించేందుకు సిబ్బందిని నియమించడంతోపాటు, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరిగిందని, డిఆర్సి కేంద్రాల ద్వారా పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు 2855 మంది సిబ్బంది సేవలను వినియోగించుకోవడం జరుగుతున్నదని, వీరందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. డిఆర్సి కేంద్రాల నుండి పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు సిబ్బందికి బస్సులు ఏర్పాటు చేసి పంపిస్తున్నట్లు చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించామని, గత మున్సిపల్ ఎన్నికల్లో 79.5శాతం ఓట్లు పోల్ కాగా, ఇటీవలి గ్రామపంచాయతీ ఎన్నికల్లో 89% ఓట్ల పోలయ్యాయని, పోలింగ్ ను పెంచేందుకుగాను అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని, ముఖ్యంగా ఓటర్లకు అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఆడియో క్లిప్ ద్వారా ఓటు వేసే విధంగా అవగాహన కల్పిస్తున్నామని, ఓటర్లు 18 రకాల గుర్తింపు కార్డులను చూపించి ఓటు వేసేలా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు .నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి ఆర్జాల భావి వద్ద ఉన్న ఎస్ డబ్ల్యుసి గోదాంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఓట్ల లెక్కింపు , దేవరకొండ, చండూరు చిట్యాల మున్సిపాలిటీలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఎస్ఎల్బీసీ సమీపంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, హాలియా మున్సిపాలిటీలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని మిర్యాలగూడ అవంతిపురం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.సోమవారం సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికల ప్రచారం ముగిసినందున ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి బృందాలు చురుకుగా పనిచేస్తున్నాయని, ఎక్కడైనా డబ్బు, మద్యం పంపిణీ జరుగుతున్నట్లయితే తక్షణమే స్పందించి సీజ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులను జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీ ఓటర్లు అందరూ వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు స్ట్రైకింగ్ ఫోర్స్ తో పాటు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సును, ఇతర పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశామని, 10 చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా 60 పోలింగ్ కేంద్రాలను సమస్యత్మకు పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని, మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ను దృష్టిలో ఉంచుకొని 400 మందిని బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా జిల్లాలో సోమవారం నాలుగన్నర కేజీల సిల్వర్ ను, 120 లీటర్ల ఆల్కహాల్ ను సీజ్ చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు . ఏవైనా సమస్యలు ఉంటే 100 నంబర్ కు డయల్ చేయాలని ఆయన కోరారు.స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,ఇతర అధికారులు ఉన్నారు .

# నేడే పురపోరు

**(మొదటిపేజీ తరువాయి)**

పోలింగ్ బాక్సులను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారి గా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారి గా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు.బ్యాలెట్ పత్రాలు, బాక్స్ లు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు.డిస్ట్రి బ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏ ర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజ నం కల్పించాలని అన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు.ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పా ర్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయేదారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రూట్ల ల వారీగా బస్సు లు బయలుదేరే విధంగా అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, సి ఐ వెంకట్, మున్సిపల్ కమీషనర్ సి ఎచ్. హన్మంతరెడ్డి, సోమయ్య, ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్ ,గౌస్,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ కాంగ్రెస్‌లో ముదిరిన వర్గ విభేదాలు

## భార్గవ్,వర్గీయులనుఓడించేందుకు ఎమ్మెల్యే ప్లాన్
## కోట్లు ఖర్చు,ఇండిపెండెంట్లను ప్రోత్సహిస్తున్నట్లు గుసగుసలు
## చాప కింద నీరుల దూసుకొస్తున్న బిఆర్ఎస్

**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** మిర్యాలగూడమున్సిపాలిటీలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ మధ్య వర్గ విభేదాలు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా ఉన్నాయి. ఇరువురు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ కడుపులో కత్తులు పెట్టుకుని కౌగలించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. నల్లగొండ పార్లమెంటు సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి సూచన మేరకు వర్గ విభేదాలను బయటకు రాకుండా చూసుకుంటూ ఎవరికివారు తమదైన శైలిలో ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ ప్రత్యర్థులనుఅణచివేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. మిర్యాలగూడ పట్టణ రాజకీయాల నుంచి భార్గవ్ ఆనవాళ్లు లేకుండా చేసేందుకు ఎమ్మెల్యే ఎమ్మెల్యే బిఎల్ఆర్ వర్గం కుట్రచేస్తుండగా ఆ కుట్రలో ఎంపీ రఘువీర్ రెడ్డి వర్గీయులు సైతం ఓటమి చెవి చూడాల్సి వస్తుందని భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. ప్రతిపక్ష బిఆర్ఎస్‌పార్టీ మాజీఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు నాయకత్వంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సహకారంతో మిర్యాలగూడ మున్సిపాలిటీలో 35 సీట్లు గెలుస్తామని బీఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తుండగా, అధికార కాంగ్రెస్ పార్టీ లో ఉన్నటువంటి అంతర్గత వర్గ విభేదాల కారణంగా 14 సీట్లకి కాంగ్రెస్ పార్టీ పరిమితం కావాల్సి వస్తుందేమోనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మిర్యాలగూడమున్సిపల్ ఎన్నికలలో మాజీ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆనవాళ్లు తుడిచిపెట్టేందుకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సరికొత్త డ్రామా కు తెరలేపారు. భార్గవ్ వర్గీయులు ఓడిపోతున్నారని సొంత పార్టీ నేతలతోనే గ్లోబల్ ప్రచారం చేయిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ పెద్దల సమక్షంలో జరిగిన ఒప్పందం మేరకు భార్గవ్ కు కేటాయించిన మూడు వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవడం కష్టమని, అక్కడ బీఆర్ఎస్ గెలుపు అవకాశాలు ఉన్నాయని తేలడంతో దీన్నే అదునుగా భావించిన ఎమ్మె ల్యే భార్గవ్ ను టార్గెట్ ఎంచుకున్నారు. మొదటి నుంచి మిర్యాలగూడ పట్టణంలో భార్గవ్ ఆధిప త్యాన్ని జీర్ణించుకోలేకపో తున్న ఎమ్మెల్యే పెద్దల ఒప్పందం మేరకు అయిష్టంగానే మూడు వార్డులు కేటాయించారు,కానీ పార్టీ బలపరిచినఅభ్యర్థులను గెలిపించాలనే ఉద్దేశం ఏమాత్రం కనిపించడం లేదు.భార్గవ్ వర్గాన్ని ఓడించడంతో మిర్యాలగూడలో అడ్డుతొలగించుకోవచ్చని, దీనిని సాకుగా చూపి పార్టీపెద్దల వద్ద దోషిగా నిలబెట్టొచ్చని ప్లాన్ చేస్తున్న ట్లుగుసగుసలువినిపిస్తున్నాయి . భార్గవ్ కు కేటాయించిన 22,28,34 వార్డులలో అభ్యర్థులు గెలవడం కష్టమని, అనవసరంగా టికెట్లు ఇచ్చి తప్పుచేశామని సొంత పార్టీ నేతలతోనే ప్రచారం చేస్తున్నారు. ఈ వార్డులలో బీఆర్ఎస్ బలంగా ఉండటంతో కాంగ్రెస్ గెలుపు సాధ్యంకాదని తేలిపోవడంతోనే ఎమ్మెల్యే భార్గవ్ వర్గీయుల ను పక్కనపెట్టి స్వతంత్రులను ప్రోత్సహిస్తున్నట్లుతెలుస్తుంది. ఇండిపెండెంట్లను గెలిపించేం దుకే అయ్యే ఎన్నికల ఖర్చును సైతం ఎమ్మెల్యే భరించేందుకుసిద్ధమయ్యారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే ఎత్తులను పసిగట్టిన భార్గవ్ ఎట్టి పరిస్థితులలో తనను తనను నమ్ముకుని పోటీ చేసిన అభ్యర్థులను గెలిపిం చుకుని మున్సిపాలిటీలో తన సత్తా ఏంటో చూపించాలనే పట్టుదలతో ఉన్నారు.




**పెరిగిన బీఆర్ఎస్ గ్రాఫ్..**

మిర్యాలగూడ పట్టణంలోని 48 వార్డులలో బీఆర్ఎస్ 35, కాంగ్రెస్ 13 నుంచి 15వార్డుల కే పరిమితమైతుందని ఇటీవల నిర్వహించిన పలు తాజా సర్వే గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మిర్యాలగూడ సభ లో ఆయన మాటతీరు తో కాంగ్రెస్ గ్రాఫ్ మరింత పడిపోయిందని పట్టణ ప్రజలు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, ఆరు గ్యారెంటీల అమల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు, ఆయన కుమారుడు సిద్ధార్థ లు నూటికి నూరు శాతంసక్సెస్ అయ్యారు. పట్టణంలో గత పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో 854 కోట్లతో చేప ట్టిన అభివృద్ధి సంక్షేమ పనులు కళ్లముందేకనిపిస్తున్నాయని, కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో మిర్యాలగూడ పట్టణ అభివృద్ధికి తాము తీసు కువచ్చామన్నరూ. 295 కోట్ల పనుల జాడ ఎక్కడ ఉందో చెప్పాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు బహిరంగంగా విసిరిన సవాళ్లకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ సమాధానం చెప్పలేక నోరెత్తలేకపోవడంతో పట్టణ సమగ్ర అభివృద్ధి ఎవరితో సాధ్యమవుతుందనే ఆలోచనలో పడ్డారు.

## బిఆర్ఎస్వి విద్యార్థి నాయకుడు వాడపల్లి నవీన్‌కు సెమిస్టర్ పరీక్షల నిషేధం



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:** పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన టిఆర్ఎస్వి విద్యార్థి నాయకుడు వాడపల్లి నవీన్ ను సెమిస్టర్ పరీక్షలకు దూరం చేసినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో జరుగుతున్న పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షల సందర్భం లో విద్యార్థుల సమస్యలను ప్రస్తావిస్తూ పరీక్షలను వాయి దా వేయాలని కోరిన నేపథ్యంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆదేశాలతో పరీక్షలు రాయకూడదని యాజమాన్యానికి సూచనలు ఇచ్చినట్లు తెలిపారు.విద్యార్థుల తరఫున మాట్లాడినందుకు, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేసినందుకు ఈ విధమైన చర్యలు తీసుకోవ డం సరైంది కాదని, ఇది విద్యార్థి హక్కుల ఉల్లంఘన అని వాడపల్లి నవీన్ పేర్కొన్నారు..దూర ప్రాం తాల నుంచి వచ్చిన విద్యార్థుల ఇబ్బందులు, పూర్తి కాలేని సిలబస్ వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని పరీక్షలను వాయి ుదా వేయాలని మాత్రమే కోరామని చెప్పారు.ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకుని, తనకు సెమి స్టర్ పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని యూని వర్సిటీ అధికారులను డిమాండ్ చేశారు.నన్ను సస్పెండ్ చేసిన ఎగ్జామ్స్ ఎగ్జామ్స్ రాయనివ్వకున్నా చివరివరకు విద్యార్థుల పక్షాన నిలుస్తాను విద్యార్థి సమస్యల కోసం ముం దుం టాను ఇలాంటి సస్పెండ్ లో నాకు కొత్త కాదు అని ఆయన అన్నారు.

## జాతర పోస్టర్ ఆవిష్కరణ



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్:**సూర్యాపేట నియోజకవర్గంలోని పెన్ పహాడ్ మండలం నాగుల పహాడ్ గ్రామం లో ప్రసిద్ధ త్రికుటేశ్వర ఆలయ జాతరకు సంబంధించిన పోస్టర్‌ను మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు త్రికుటేశ్వర ఆలయంలో ఆధ్యాత్మిక, క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.జాతర సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కబడ్డీ, కోలాటం, వాలీబాల్ పోటీలు జరగనున్నాయని, వాటికి భారీ నగదు బహుమ తులు ప్రకటించారు.కబడ్డీ ప్రథమ బహుమతి: ?40,000కోలాటం ప్రథమ బహుమతి: 30,000,వాలీబాల్ ప్రథమ బహుమతి: 10,000. అలాగే ప్రతి విభాగంలో మొదటి ఐదు జట్లకు నగదు బహు మతులు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, మండల టీఆర్ఎస్ ఉపాధ్యక్షులు కొండ జానకి రాములు, ఉత్సవ కమిటీ చైర్మన్ ఒగ్గు సతీష్, గ్రామ సర్పంచ్ నిరంజన్ రెడ్డి, మాజీ సైనికుడు ఏపూరి నాగేష్, మాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ పోగుల జానయ్య గౌడ్, వార్డ్ మెంబర్ కొండ గోవర్ధన్, విజయరావు, మచ్చ మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు.

## పూలమ్మ మృతి పట్ల సంతాపం



**మోత్కూరు, మేజర్ న్యూస్:** మోత్కూర్ మండలం రాగిబావి గ్రామ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మెండు శేఖర్ రెడ్డి మాతృమూర్తి మెండు పూలమ్మ (72) మృతి పట్ల సిపిఎం నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, గ్రామ శాఖ కార్యదర్శి పానుగుల రమేష్, ఎన్నం వెంకట్ రెడ్డి,అరిగే సాయిలు, పులుగం దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**మోత్కూర్,మేజర్ న్యూస్:** కార్మిక సంఘా లు ఫిబ్రవరి 12 న తల పెట్టిన దేశవ్యాప్త సార్వ త్రిక సమ్మెకు సిపిఎం పార్టీ మోత్కూర్ మండల కమిటీ సంపూర్ణ మద్ద తుతెలుపుతుందని, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు, ఫాషిస్ట్ నిరంకుశ పాలనను నిరసిస్తూ ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, ఈ సమ్మె కేవలం కార్మిక సంఘాల హక్కులకు సభందించినది మాత్రమే కాదని, దేశ ప్రజలందరు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారాలకు వేదిక కావాలని అన్నారు. సార్వత్రిక సమ్మెలోపాల్గొని జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు.

## పోలింగ్ బూత్ పరిశీలన



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** 20వ వార్డు జెడ్పీ ఆఫీసులో మంగళవారం పోలింగ్ బూతులను పరిశీలిస్తున్న రూరల్ సీఐ రాజశేఖర్. వారి వెంట జమ్మిగడ్డ వార్డ్ ఆఫీసర్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:**నార్కట్ పల్లి మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర దేవాలయం ఈనెల 15 నుండి శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం నాడు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, దేవాలయం చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, దేవాలయం ప్రధాన పూజారి నిడి గొండ భగవాన్ శర్మ, ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ భరత్, మాజీ సర్పంచ్ అచ్చాలు గౌడ్, కాంగ్రెస్ నాయకుడు సట్టు సత్తయ్య, గౌడ సంఘం మండల అధ్యక్షుడు వేముల నరసింహ గౌడ్, పాల్గొన్నారు

## అగ్ని ప్రమాదం



మోత్కూర్, మేజర్ న్యూస్: మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో తిరుపతి టైల్స్ అండ్ గ్రానైట్స్ దుకాణంలో మంగళవారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి సుమారు 6 లక్షల రూపాయల నష్టం జరిగినట్టు యజమాని రవిశైని తెలిపారు. అగ్ని ప్రమాద విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సమయానికి సంఘటన స్థలమునకు చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# మోత్కూరు మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

## అదనపు కలెక్టర్ భాస్కరరావు

**మోత్కూర్, మేజర్ న్యూస్:**మోత్కూరు మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాటుతో సర్వం సిద్ధం అని అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. సోమవారం స్థానిక వైజె గార్డెన్ లో పోలింగ్ పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. పోలింగ్ సిబ్బంది కి విధులు కేటాయించినట్లు తెలిపారు. బుధవారం జరగబోయే మున్సిపల్ ఎన్నికలు సజావుగా జరగడానికి పోలింగ్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా తప్పిదాలు జరగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ నిర్వహించేందుకు 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, 26 ప్రిసైడింగ్ అధికారులు, 26 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు విధులు నిర్వహిస్తుండగా 6 గురు రిజర్వు లో ఉన్నట్లు తెలిపారు. ఓపిఓ లు 32 మంది ని కేటాయించి నట్లు,మొత్తం పోలింగ్ సిబ్బంది 126 మంది,సూక్ష్మ పరిశీలకులు 8 మంది విధులు నిర్వహిస్తారన్నారు. 17 కేంద్రాలకు గాను ఒక్కొక్క కేంద్రానికి ఇద్దరు చొప్పున పోలీస్ సిబ్బంది విధుల్లో పాల్గొంటారని, రెండు జోన్లుగా ఏర్పాటు చేసి 7 రూట్ లను నిర్వహిస్తున్నట్లు,ప్రతి బూతుకు 2 బ్యాలెట్ బాక్సులు



ఉండగా 10 బ్యాలెట్ బాక్సులు రిజర్వు ల్లో ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రత్యేక అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 12 వార్డుల మొత్తం ఓటర్ల సంఖ్య 14383 మంది ఉండగా,అందులో పురుషులు 7106,మహిళలు 7277 ఉన్నారని, ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

## డాక్టరేట్ పట్టా పొందిన పోరండ్ల సౌమ్య




**చిలుకూరు, మేజర్ న్యూస్:** చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామానికి చెందిన పోరండ్ల ఉపేందర్ సంజన కుమార్తె అయిన పోరండ్ల సౌమ్య ప్రొఫె సర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందాలని పత్రికా ప్రకటనలో తెలియజేశారు, వ్యవసాయ కుటుం బంలో పుట్టిన ఈమె చదువు మీద మక్కువతో వివాహం అయిన తర్వాత కూడా అగ్రికల్చర్ యూనివర్సిటీ హైదరాబాదు నుండి డిగ్రీ,పీజీ మరియు పీహెచ్డీలు పూర్తి చేసి ఇదే యూనివర్సిటీలో సాయిల్ సైన్స్ సబ్జెక్టులో సీనియర్ అజ్ఞాపకురాలు డాక్టర్ శ్యామల గారి పర్యవేక్షణలో డాక్టర్ రెడ్డి పట్టా పొందినట్లు తెలిపారు, సోమవారం కాలేజీలో జరిగిన స్నాతకోత్సవం సభలో భర్త శ్రీకర్ కుమారుడు శ్రీయాన్స్ ల తో కలిసి కాలేజీ విసి అయిన అల్దాస్ జానయ్య చేతుల మీదుగా పట్టా అందుకున్నారని తెలిపారు, ఇటీ వల హుజూర్నగర్ పట్టణంలో నూతనంగా మంజూరైన అగ్రికల్చర్ కాలేజీ లో కాంట్రాక్టర్ అధ్యాపకురాలుగా ఈమె పనిచేస్తున్నారు, ఈ సందర్భంగా ఏమను పలువురు గ్రామస్తులు అభినందించారని తెలిపారు.

## రచయితలను గుర్తించి వారిని ఆదుకోవడం అభినందనీయం



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** రచయితలను గుర్తించి వారిని ఆదుకోవడం అభినందనీయమని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రం లో కరుణా క్లినిక్ ఆవరణలో భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం గ్రా మానికి చెందిన మెరుగు వెంకట దాస్ కు మౌలాలి జవహర్ నగర్ కు చెం దిన గుడి గంటల రాములు ప్రతి సంవత్సరం మాదిరిగా 20 సంవత్స రా లుగా సంవత్సరానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన సహ కారంతో అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరు గు వెంకట దాస్ చదివింది పెద్ద బాలశిక్ష అయిన రాసినటువంటి పుస్తకా లు 60 వరకు రాసిన వ్యక్తి తమలో ఉన్నటువంటి ఆధ్యాత్మికతను, ఆ మహాను భావుడు లో ఉన్నటువంటి మహత్తరశక్తి గురించి గుడి గంటల రాము లు గుర్తించి ఉన్నత కాలముగా ఈ సదుపాయాన్ని సాగించడం గొప్ప అదృష్ట మని అన్నారు. ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందజేయడం అర్హనీ యమని అన్నారు. కార్యక్రమంలో చాగంటి మహేష్, పోతర బోయిన జ హం గీర్, పిరాము ,ఏ వెంకటేష్ ,కొత్త ప్రణయ్ రెడ్డి అశోక్ పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసం కొరకు అభ్యసించాలి




**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** విద్యార్థులు పాఠశాలలో వ్యక్తిత్వ వికాసము అభివృద్ధి చెందేటట్లు విద్యను అభ్యసించాలని, కేవలం ఉత్తీర్ణత కొరకు కాదని తుంగతుర్తి పాఠశాలలో ఏర్పాటుచేసిన యువ వికాస కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిస్టిక్ గవర్నర్ రేపాల మదన్మోహన్ విద్యార్థులను కోరినారు. గుజ్జ భాస్కర్ అధ్యక్షతన జరిగిన పాఠశాల కళాశాల విద్యార్థు లను ఉద్దేశించి మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులతో పాటు సత్ప్రవర్తన ,మంచి నడవడిక, సోదర భావం క్రమశిక్షణ నేర్చుకోవాలని కోరినారు. విద్యార్థులు శారీరక దారిద్ర్యం కొరకు తాను పాఠశాల ఆవరణలో జిమ్ ఏర్పాటు చేశానని ,కంప్యూటర్ టీచర్ కు వేతనం ఇస్తున్నానని, పాఠశాలలోనే విద్య నభ్యసించిన ప్రముఖ న్యాయవాది జి ఎం టి కోఆర్డినేటర్ గుడిపూడి వెంక టేశ్వరరావు తెలిపినారు. ఈ యువ వికాస్ కార్యక్రమంలో డిస్టిక్ ట్రెజరర్ అశోక్ రెడ్డి, డి సి శంకర్ రెడ్డి, రీజియన్ చైర్మన్ కొండ సంతోష్ కుమార్ జోన్ చైర్మన్ కే లక్ష్మారెడ్డి మండల విద్యాధికారి బి లింగయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పాలవరపు సంతోష్, కార్యదర్శి వెంకన్న, కోశాధికారి రాము, రవీందర్ రెడ్డి, యాదగిరి శ్రీనివాస్ సుభాష్ గిరి అభిలాష్ కేదారి సంజీవ చారి తదితరులు పాల్గొన్నారు.

## పౌర సమూహ కమిటీలతో సమస్యల పరిష్కారానికి కృషి




**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో పౌర సమూహ కమిటీలు ఏర్పడి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించినట్లు ప్రజా చైతన్య వేదిక అధ్యక్షుడు రాయపూడి చిన్ని తెలిపారు. మంగళవారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆవరణలో జరిగిన సమావేశం జరి గింది. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గత కొన్ని రోజులుగా పట్టణంలోని వివిధ వార్డులలో ఓటర్లను చైతన్య పరిచినట్లు వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని పేర్కొన్నారు. సమూహ కమిటీలను ఏ పేరుతో పిలిచినా అంతిమ లక్ష్యంగాప్రజా సమస్యల పరిష్కార మే అన్నారు.ఎన్నికల అనంతరం పాలక వర్గాల దృష్టికి సమూహ కమిటీలు తెచ్చిన సూచనలను తీసుకుంటారని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. కోదాడ పట్టణ అభివృద్ధికి చైతన్య వేదిక ఎల్లవేళలా పాటుపడుతుందని ఈ మేరకు కార్యాచరణ పథకాన్ని సభ్యులు చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పందిరి నాగిరెడ్డి, ముత్తవరపు రామారావు, గంధం బంగారు, రామ నరసయ్య, ఒక్క వంతుల నరసింహారావు, స్వామి సత్యనారాయణ రెడ్డి, బాబు జివిఎల్ఎన్ రెడ్డి, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఛాతీ ఎక్స్‌రే క్యాంపు



**చింతలపాలెం, మేజర్ న్యూస్:**సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల పరిధిలోని వజినేపల్లి గ్రామంలో మంగళవారం మేల్లచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక ఎక్స్‌రే వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి, వారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని 66 మంది బాధితులకు ఉచితంగా 'ఛాతీ ఎక్స్‌రే' తీశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండపల్లి సుందర్రావు, ఉప సర్పంచ్ రామిశెట్టి హరీష్ పాల్గొని మాట్లాడుతూ.. ఈ ఎక్స్ రే వలన న్యు మో నియా, గుండె వైఫల్యం, ఊపిరితిత్తుల వ్యాధులు వంటి వాటిని నిర్ధా రించడానికి వైద్యులు నిర్ధారించడానికి ఉపయోగపడిందని అన్నారు. ప్రభు త్వం కల్పిస్తున్న ఇటువంటి ఉచిత వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో డీఆర్టీబీ కోఆర్డినేటర్ బడుగు ప్రసాద రావు, డీఈవో కె. మాధవరెడ్డి, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బండెల రాములు, సూపర్వైజర్ రాజ్ కుమార్, ఎం.ఎల్.హెచ్.పిలు లక్ష్మీ ప్రసన్న, షేక్ ఆశ, విజయ, ఏఎన్ఎం యాతాకుల సింధుజ, పాల్గొన్నారు.

## చౌడంపల్లిలో భారీ చోరీ

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** నార్కట్ పల్లి మండలం చౌడంపల్లి గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరి గిన సంఘటన స్థాని కంగా కలకలం రేపిం ది. గ్రామానికి చెందిన బొల్లు వెంకటరెడ్డి తన



కుమారుడి వివాహ ఖర్చులకోసం తీసుకువచ్చిన నగదును ఇంట్లోని బీరువాలో భద్ర పరిచారు. సోమవారం ఉదయం సుమారు 8 గంటల కు ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో బయటకు వెళ్లారు. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో తిరిగివచ్చి చూడగా ఇంటి ప్రధాన తలుపు తాళాన్ని గుర్తు తెలి యని దొంగలు ఇనుప రాడ్డు సహాయంతో విరగొట టినట్లు గుర్తించారు బీరువాలో ఉంచిన రూ. 4,50,000 నగదు, అలాగే సుమారు సుమారు రెండు తులాల 2 తులాలనర బంగారు నల్లపూసల గొలుసు చోరీకి గురై నట్లు బాధితుడు గుర్తించాడు. ఈ ఘటనపై బాధితు డు నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్ఐ పందిరి విష్ణు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు అనంతరం సీఐ క్లైకూరి నాగరాజు తో కలిసి సంఘ టన స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీమ్‌ను పిలిపించి ఆధారాలు సేక రిం చారు. దొంగలను గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు పట్టే గాలింపు చర్యలు చేపట్టినట్టు తెలిపారు.

## సీసీ కెమెరాలు బహరించిన రమేష్



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్ :** నార్కట్ పల్లి మండలం చిన్నారాయణ పురం గ్రామంలో స్వయముగా మూడు గుండ్ల మధ్య వెలిసిన భక్తుల కోరిన కోరికలు తీరుస్తూ శ్రీ శ్రీశ్రీ శంభు లింగేశ్వర స్వామి వారి కి మంగళవారం నాడు పూజ కార్యక్రమాలు నిర్వహించిన స్వామివారి సన్నిధిలో సీసీ కెమెరాలు అమర్చి స్వామివారికి సమర్పించుకున్న భక్తుడు నడింపల్లి రమేష్ యాదవ్ ధర్మపత్ని పద్మ వారి ఆధ్వర్యంలో దేవాలయంప్రధాన పూ జారి సైదాచార్యులకు అందజేశారు. అనంతరం సైదాచారి మాట్లాడుతూ ఈనెల 15న శివరాత్రి సందర్భంగా ఉదయం ఐదు గంటల నుంచి రాత్రి 11:30 వరకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని ఆయన అన్నారు.

# ఓటు హక్కుస్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవాలి

**ఎన్నికల వేళ తప్పుడు సమాచారం ప్రచారం చేయొద్దు**

**సోషల మీడియా పై నిఘా ఉంచాం**

**పోలింగ్ కేంద్రాలకు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు తేవొద్దు**

**సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహా**




**సూర్యాపేట క్రైమ్, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లాలో11 తేదీన జరిగే సూర్యాపేట, తిరుమలగిరి, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా 1250 పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ తెలిపారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం పోలీసు లక్ష్యం అన్నారు. ఓటర్ల మనసు గెలిచి ఎన్నికల బరిలో గెలవాలే తప్ప డబ్బు, మద్యం, బహుమతులు అంటూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దు అని ఎస్పీ కోరారు.ఎన్నికల నియమావళి పట్ల ఓటు హక్కు పట్ల ఎన్నికల ప్రాముఖ్యత పట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాము, ఓటర్లు, అభ్యర్థులు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి అని కోరారు వృద్ధులకు వికలాంగులకు ఓటు హక్కు ముందుగా వినియోగించుకునే అవకాశం కల్పించాలి. పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులుగా చెరవద్దు 100 మీటర్ల పరిధిలో ఓటు వేయమని అభ్యర్థించవద్దు, 200 మీటర్ల పరిధి లో టెంట్లు ఏర్పాటు చేయొద్దు, కరపత్రాలు పంచడం, గుర్తులు చూపడం లాంటివి చేయొద్దు, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను ఇబ్బందులు పెట్టడం ప్రలోభాలు గురి చేయడం లాంటివి చేయవద్దు. తప్పుడు సమాచారం ప్రచారం చేసిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎన్నికల సమయంలో కేసులు నమోదైతే భవిష్యత్తులో ఎన్నికల వచ్చే ప్రతిసారి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. యువత ఆదర్శంగా ఉండాలని ఎస్పీ కోరారు. విజయోత్సవ ర్యాలీలకు బాణాసంచాకు, డీజే లకు అనుమతి లేదు అన్నారు. ఎవరైనా ఎన్నికల నిబంధన ఉల్లంగించినట్టయితే చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు.ఎన్నికలకు ఐదు అంచల పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు, పోలింగ్ బూతుల వద్ద, పోలింగ్ లొకేషన్ ల వద్ద, 100 మీటర్ల పరిధి, 200 మీటర్ల పరిధిలో, స్ట్రైకింగ్ ఫోర్సు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, ఎన్నికల నియమావళి అమలు టీమ్స్, రూట్ మొబైల్ సిబ్బంది విధులు నిర్వహిస్తారు అన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఆన్లైన్ వెబ్ కాస్టింగ్ ఉంటుంది ఆన్లైన్ ద్వారా ఈ కేంద్రాలలో నిరంతర పర్యవేక్షణ ఉంటుంది అని తెలిపారు

**ఓటర్లకు, అభ్యర్థులకు సూచనలు..**

మీ పేరు తాజా ఓటర్ జాబితాలో ఉన్నదా, లేదా నిర్ధారించుకోండి. పోలింగ్ సెంటర్ కు సెల్ ఫోన్స్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంట ప్రేరేపిత వస్తువు తేవోద్దు, సెల్ఫీలు దిగవద్దు.మీ పోలింగ్ స్టేషన్ వివరాలు ముందుగానే చూసుకోండి.పోలింగ్ రోజున ఎన్నికల సంఘం చూపిని 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఒకటైనా గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురండి. తెలియని వ్యక్తులకు ఓటర్ ID లేదా ఓటర్ స్లిప్ ఇవ్వొద్దు.రహస్య పద్ధతిలో ఓటు వెయ్యాలి, ఫలానా గుర్తుకు ఓటు వేశానని బయటకు చెప్పవద్దు.కార్యకర్తలు, అభ్యర్థులు ఓటరు స్లిప్స్ పంచవద్దు. పోలింగ్ కేంద్రంలో క్యూలైన్లో నిలబడి మీ యొక్క ఓటు హక్కును వినియోగించుకోండి. సిబ్బంది సూచనలు పాటించాలి.పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారం చేయవద్దు. పోలింగ్ కేంద్రం ఆవరణంలో బయట 100 మీటర్ల దూరం లోపల ఎవరైనా ప్రచారం చేసిన, బెదిరించిన, మభ్యపెట్టిన పోలీసు సిబ్బందికి తెలియజేయండి. వికలాంగులను, వృద్ధులను, మహిళలను గౌరవించండి. వారు త్వరగా ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించండి.వేరొక ఓటరు పేరు మీద ఓటు వేయడానికి ప్రయత్నించడం చట్టరీత్యా నేరం. దీనికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయి.కౌంటర్ కేంద్రాల వద్ద గుంపులుగా చేరడం చట్టరీత్యా అనుమతి లేదు అలాంటి వారిపై చర్యలు తీసుకోబడతాయి. సౌండ్ సిస్టం, బాణాసంచా వినియోగించడానికి అనుమతి లేదు. ఎస్పీ నరసింహ ఐపీఎస్ ప్రకటనలో తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**మంగళవారం రోజు యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 5వ వార్డుకు సంబంధించిన కంసాని సంపత్, ప్రవీణ్, సింగం క్రాంతి, వంశీ, నరసింహ, సాయి, సూర్య, హరీశ్, ప్రశాంత్, టిల్లు తో పాటు సుమారు 50 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీకి ఆకర్షితులై మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి వీరి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి వీరికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## 12వ తేదీన జరిగే కార్మిక బంద్ జయప్రదం చేయాలి



**కోదాడ, మేజర్ న్యూస్:** జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకుతెలంగాణ రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలు రవాణా రంగాలలో పనిచేయుచున్న కార్మికులు సమ్మెలో పాల్గొనాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం కోదాడ బాలాజీ నగర్ లోని ఎస్ డబ్ల్యూ సి గోదాముల లో పని చేస్తున్న హమాలీలతో కలిసి గోదాం మేనేజర్ సంపత్ కుమార్ కు సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశాన్ని తిరోగమన వైపు తీసుకు వెళ్తున్నాడని, సాధించుకున్న హక్కులను తీసివేస్తూ పెట్టుబడుదారులకు కొమ్ముకాస్తున్న మోదీని ఇంటికి సాగనంపాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో 60 కోట్ల పైగా కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు.ప్రధానంగా ప్రభుత్వ రంగ సంస్థల పని చేస్తున్న కార్మికులు ప్రైవేటు రంగాలు పనిచేస్తున్న కార్మికులు విధిగా సమ్మెల పాల్గొనాలని ఆటో ఆర్టీసీ బ్యాంకింగ్ ఎల్ఐసి ఇండస్ట్రియల్ ఆశ అంగన్వాడి ఏఎన్ఎంలు పాల్గొంటున్నారని గ్రామీణ కార్మికులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు కంపాటి నాగయ్య .సైదా టి శ్రీను పాలిక మహేష్ జగ్గాని వెంకన్న సైదులు ఉప్పల రమేష్ ఈదుల వెంకన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి మున్సిపల్ పోలింగ్‌కు సర్వం సిద్ధం

**ఆర్డీవో సూర్యనారాయణ**

**493 మంది సిబ్బంది, అధికారు లు**

**200 మంది పోలీసులతో బందోబస్తు**



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ పట్టణంలోని సీసీఆర్ విద్యా నిలయం లో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం నుంచి ఎన్నికల అధికారులు మంగళవారం పోలింగ్ సామాగ్రిని ఆయా కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 491 మంది సిబ్బంది పీఓ, ఏపీఓ, ఓపీఓ విధుల్లో పాల్గొంటున్నారని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రితో సిబ్బంది తమకు కేటాయించిన బూతులకు చేరుకున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా సుమారు 200 మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని వివరించారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పట్టణమంతా పోలీసుల పహారాలో ఉందని స్పష్టం చేశారు.ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎన్నికల ఆరో, కమిషనర్ రమాదేవి, తాసిల్దార్ వాజిద్, పట్టణ సిఐ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాంబశివుడు కుటుంబాన్ని ఆదుకోవాలి



**వలిగొండ, మేజర్ న్యూస్:**తెలంగాణ ప్రాంత భూమి భుక్తి విముక్తి కోసం తమ విలువైన జీవితాలను దార పోసి పోరాడిన అమరవీరుల జీవిత చరిత్రలను రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ తరాలకు అందించడానికి నిక్షిప్తం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నేడు వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెంలో తెలంగాణ ఉద్యమ పోరాటయోధులు కోనపురి సాంబశివుడు,రాములు ల తల్లి లక్ష్మమ్మ నిన్న ఆకస్మికంగా మరణించిన విషయం తెలిసిన విషయమే మంగళవారం దాసిరెడ్డిగూడెంలో లక్ష్మమ్మ చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ సహచర బీసీ ఉద్యమ నేతలతో కలిసి లక్ష్మమ్మకు నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ గడ్డ ఉద్యమాలకు ఊట చెరువు లాంటిదని, తెలంగాణలో అణచబడిన ప్రజల హక్కుల కోసం తమ విలువైన ప్రాణాలను సమాజం కోసం అర్పించిన తెలంగాణ అమరవీరులను వారి ఆశయాలను భవిష్యత్ తరాలు గుర్తుంచుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. తెలంగాణలో వేలాదిమంది వీరుల కు జన్మనిచ్చి సమాజం కోసం అంకితం చేసిన తల్లులు ప్రతి ఊరిలో ఉన్నారని అందులో దాసిరెడ్డిగూడెంలో రాజీలేని పోరాటం చేసిన సాంబశివుడు రాములను కన్నా తల్లి లక్ష్మమ్మని ఆయన కొనియాడారు. సమాజం కోసం తన ఇద్దరు బిడ్డలను అంకితం చేసిన లక్ష్మమ్మ చిరస్మనీరాలయు లని ఆయన తెలిపారు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల బిడ్డల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోనపురి కవిత, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి,పట్టణ అధ్యక్షుడు నానంచర్ల రమేష్,నారి మల్లేష,జాజుల భాస్కర్, నరసింహ, జ్యోతి,శంకర్. బాలకృష్ణ పాల్గొన్నారు.

## సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** మక్తల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ నాయకుల బెదిరింపులు భరించలేక భారతీయ జనతా పార్టీ 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి, ఎరుకల మహదేవప్ప ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో మంగళవారము పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు గ్రామంలో దుర్ఘటనకు కారణమైన కాంగ్రెస్ నాయకుల దుర్మార్గాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తూ ఘటనను నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేకల రవీందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ నెంబర్ పల్లెకాడి బసవయ్య, మండల సీనియర్ నాయకులు చిలువేరు సాయిలు ,సీనియర్ నాయకులు సందేనా నరసింహ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాతో భారతదేశం కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలి

సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్: అమెరికాతో భారతదేశం కుదిరించుకున్న వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలి అని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద నల్ల జెండాలతో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థకు అత్యంతముఖ్యమైనటువంటి వ్యవసాయ రంగం,వాటి ఉత్పత్తులు, సరుకులు,ఆహారం మొదలైనటువంటి వాటిపైన సుంకాలను తగ్గిస్తూ మిగిలిన ఉత్పత్తులపై తీవ్రమైన భారంపడే విధంగా అమెరికతో భారత దేశం బిజెపి ప్రభుత్వం ఒప్పందం పుచ్చుకోవడాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని అన్నారు. దేశంలో ఉన్నటువంటి చిన్న ,సన్న కారు రైతుల మీద పారిశ్రామిక వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నటువంటి రైతు కూలీల మీద తీవ్రమైన ప్రభావం ఏర్పడి నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు.దేశానికి నష్టకరమైనటువంటి ఈ ఒప్పందాలను తక్షణమే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, టియుసిఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నర్సయ్య, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, అనసూయ, శ్యామ్,మీనాక్షి, నర్సమ్మ, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



**వలిగొండ, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ ల రద్దుకై, విబి జి రామ్ జీ చట్టాన్ని రద్దు చేస్తూ మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని,నూతన విద్యుత్ బిల్లుల చట్టాన్ని, నూతన విత్తన చట్టాలను వెంటనే ఉపసంహరించు కోవాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని రిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పం గి స్వామి పిలుపునిచ్చారు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన రెండోసారి కార్పొరేట్ల లాభార్జన ధ్యేయంగా వ్యవహరిస్తూ కార్మిక, రైతుల హక్కు లను కాలరాస్తూ పోరాడి సాధించుకున్న బ్రిటిష్ కాలం నాటి చట్టాలను రద్దు చేస్తుందని అన్నారు యూపీఏ -1 వామపక్షాలతో కూడిన ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ విబి జి రాంజీ చట్టాన్ని తీసుకొస్తూ విధుల కేటాయింపును రాష్ట్రాలపై నెట్టుతూ తప్పుకునేందుకు కూలీలకు పనులు లేకుండా చేసేందుకు వ్యవహరిస్తుందని ప్రజలందరూ వీటన్నిటిని అర్థం చేసుకుని 12న జరిగే దేశ సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో బీసీలను గెలిపించాలి:మల్లం వెంకటేష్ గౌడ్



భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:నేడు తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికలలో జనరల్ మరియు బీసీ స్థానాల్లో నిలబడినటువంటి బీసీ బిడ్డలందరినీ గెలిపించుకొని రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లందరూ ఒకే తాటిపై ఉన్నారని చెప్పి నేడు జరగబోయే ఎన్నికలలో అత్యధిక వార్డులలో బీసీలను గెలిపించుకొని రాబోయే స్థానిక సంస్థల ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో అత్యధిక ఎంపీపీ జడ్పీ చైర్మన్ లను గెలిపించుకొని హైదరాబాద్ జిహెచ్ఎంసి 300 వార్డులలో కూడా అత్యధిక స్థానాలు బీసీలు గెలుచు కొని మేయర్ పీటలు దక్కించుకోని రాష్ట్రంలో బీసీలు అందరూ ఒకే తాటిపై ఉన్నారని జెండాలు, అజెండా లు పక్కన పెట్టి పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున గెలుపొంది మేమెంతో మాకంత అని చాటి చెప్పాలని మీడియా సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం వెంకటేశం గౌడ్ పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో కట్టెకోల గోపీనాథ్ గౌడ్,రామన్ వాస్తు, శ్రీను, పందుల రాజు నరసయ్య తదితర బీసీ నాయకులు పాలుగోన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు.. చిన్నారులు సురక్షితం



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** రాంరెడ్డిపల్లి గ్రామ శివారులో మర్రిగూడ-మాల్ ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చండూరు నుంచి హైదరాబాద్(రాణిగంజ్)వెళ్తున్న బొలెరో వాహనం అతివేగంగా వచ్చిన ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలను బలంగా ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..అన్న,చెల్లెలు సూరు రేణుక,మోర శివ వీరు తమ ద్విచక్ర వాహనంపై మాల్ నుంచి కనగల్ మండలం బుడమర్లపల్లి గ్రామానికి వెళ్తుండగా, రాంరెడ్డిపల్లి గ్రామ శివారులోకి రాగానే ఎదురుగా వచ్చిన బొలెరో వాహనం వీరిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రేణుక,శివలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి 108 వాహనంలో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మర్రిగూడ, నల్గొండ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో సరంపేట గ్రామానికి చెందిన ఈద స్వామి,స్వప్నలకు స్వల్ప గాయాలయ్యాలతో మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాద సమయంలో వాహనాలపై ఉన్న ఇద్దరు చిన్నారులు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనాలు పూర్తిగా నుజ్జు నుజ్జయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి బొలెరో డ్రైవర్ నిర్లక్ష్యంపై విచారణ చేపడుతున్నారు.

## ఆర్ బి.ఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల 2026 పోస్టర్ విడుదల



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు,ఐ.ఏ.ఎస్.అదనపు కలెక్టర్ శ్రీ భాస్కర రావు ఐ.ఏ.ఎస్ భువనగిరి ఆర్డీఓలతో కలిసి,లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ రామ కృష్ణ ఫైనాన్షియల్ లిటరసీ సెంటర్ ఆర్.బి.ఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల 2026 పోస్టర్లను విడుదల చేశారు.

## యూరియా అందలేదని రోడ్డు ఎక్కిన అన్నదాతలు




**వలిగొండ, మేజర్ న్యూస్:**మండల కేంద్రంలో యూరియా అందలేదని వివిధ గ్రామాలకు చెందిన రైతులు యూరియాకు వచ్చారు.అధికారులు కొంతమంది రైతులకు యూరియా ఇచ్చి స్టాక్ లేదని చెప్పడంతో రైతులు ఆందోళన చేస్తూ అధికారుల తీరును నిరసిస్తూ పట్టణంలోని ప్రధాన రహదారిపై ట్రాక్టర్ అడ్డంగా నిలిపివేసి రాస్తారోకో చేపట్టారు.దీంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.వెంటనే పోలీసులు రాస్తారోకో చేపడుతున్న రైతుల వద్దకు వచ్చి మాట్లాడి నచ్చజెప్పి అక్కడి నుండి పంపిణీ చేశారు.



**జిల్లాస్థాయి చదరంగంలో మేళ్ల చెరువు గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థి తరుణ్ దీప్ ప్రథమ బహుమతి పొందడం జరిగింది పాఠశాల ప్రిన్సిపాల్ డి మధుకర్ గారు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మధుగఎం శేఖర్ బాబు,అధ్యాపక బృందం పాఠశాల పిడి పి ఈ టి లు ఏ కోటేశ్వరరావు వి కిషన్ విద్యార్థి తరుణ్ దీప్ ను అభినందించడం జరిగింది**

## చిట్యాల మున్సిపల్ ఎన్నికలకు గట్టి భద్రత

**చిట్యాల,మేజర్ న్యూస్:** చిట్యాలమున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. 24 పోలింగ్ కేంద్రాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒకడీఎస్పీ పర్యవేక్షణలో ఇద్దరుసీఐలు,8 మంది ఎస్ఐలు, 75 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని సీఐ నాగరాజు తెలిపారు. పోలింగ్ సామాగ్రిని కేంద్రాలకు సురక్షితంగా చేరవేశామని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్నిచర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.

## బాధితురాలికి లైఫ్ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో రైతు దొంత గాని నాగయ్య 2025 జులై 10వ తేదీన విద్యుత్ షాక్ తో మరణించాడు. నాగయ్య భార్య దొంతగాని వెంకటమ్మ కు మంగళవారం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా పథకం నుంచి ఏజీఎం.. సతీష్ . డి యం.భరత్ కుమార్. చేతుల మీదుగా 11 లక్షల 48 వేల 878 రూపాయల చెక్కును ఆమెకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు చేరి కుటుంబ సభ్యులకు దోహదపడతారని వారు తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుకో...తెలంగాణ పోస్టర్ ను ఆవిష్కరించారు. పదవ తరగతి చదువు లో ఉత్తమ ఫలితాలు సాధించే పేద విద్యార్థులకు రాష్ట్ర.జిల్లా. మండల స్థాయిలో ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నట్లు వారు . పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో.. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ సిబ్బంది. దొంత గాని జ్యోతి. శ్రీను.రాజు. కృష్ణారావు. చందు. కిషోర్. ప్రశాంత్. రాము. సుధాకర్. సురేందర్. కీర్తిశేషులు నాగయ్య. కుటుంబ సభ్యులు వెంక టమ్మ. నరేష్. శ్రావణి. గ్రామ మాజీ ఉపసర్పంచ్ పుల్లెంల పాపయ్య వివిధ పార్టీల నాయకులు దొ 0త గాని నాగయ్య. వీరబోయిన సైదులు. మామిడి నాగయ్య. దొంతగాని సైదులు. శ్రీనివాస్. రాంబాబు. రవి. ప్రసాద్. వైకుంఠాచారి. గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మంగళవారం ఎస్ ఎస్ ఆర్ ఫంక్షన్ హల్ లో పోలింగ్ అధికారులకు సామాగ్రిని అందచేశారు.కట్టు దిట్టమైన భద్రతా తో అధికారులను పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు హుసేన్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో అధికారులకు, ఓటర్లకు అన్ని మౌలిక వసతులను ఏర్పా ట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో డీఎస్పీ నర్సింహా చారి , తహ శీల్దార్ హరిప్రసాద్ , మున్సిపల్ కమిషనర్ రామచందర్ రావు , సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు , తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల వ్యయ పరిశీలకులు బడేసాబ్ , ఆనంద్ , ఎస్సై వెంకట్ రెడ్డి , మాస్టర్ ట్రైనర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు అంగన్వాడీ టీచర్లుసంపూర్ణ మద్దతు



**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** తమ న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయు సంఘీభావం తెలిపి సమ్మెలో పాల్గొంటుందని యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, ఉపాధ్యక్షురాలు ఇంద్రపల్లి సైదమ్మ లు తెలిపారు.ఈ మేరకు మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ పథకాలను రద్దు చేసి,అంగన్వాడీ లను నిర్వీర్యం చేసే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులకు ఇబ్బందికరమైన 4 లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని కోరారు. అన్ని ట్రేడ్ యూనియన్ లు సమ్మెకు పిలుపునిచ్చాయని సమ్మెలోఅంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు అందరు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి రషీదా, సభ్యులు ప్రమీల, రజిత, అరుణ, ఉన్నారు.

## జాతర ఏర్పాట్లపై పార్టీ సమావేశం



**చిలుకూరు, మేజర్ న్యూస్:** ఈనెల 15వ తారీఖున మహాశివరాత్రి పండుగ సందర్భంగా చిలుకూరు గ్రామంలో చెన్నకేశవ ఆలయంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే జాతరకు సంబంధించి ఏర్పాట్ల గురించి చర్చించడానికి సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు బెల్లంకొండ నాగయ్య, అల్లి ఉపేందర్, షేక్ షాకీర్ బాషా, బెల్లంకొండ వేలాద్రి, షేక్ పాషా, కొండ అన్నపూర్ణ, రాజు, సిద్దెల ప్రభాకర్, గుండు వీరస్వామి లు పాల్గొని జాతరలో నిర్వహించాల్సిన కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించినట్టు తెలిపారు..గురించిచర్చించడానికిసమావేశం నిర్వహించడం జరిగింది,ఈ సమా వేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు బెల్లంకొండ నాగయ్య, అల్లి ఉపేందర్, షేక్ షాకీర్ బాషా,బెల్లంకొండ వేలాద్రి, షేక్ పాషా, కొండ అన్నపూర్ణ, రాజు, సిద్దెల ప్రభాకర్, గుండు వీరస్వామి లు పాల్గొని జాతరలో నిర్వహించాల్సిన కార్యక్రమాలు అంశాలపై చర్చించినట్టు తెలిపారు..

## అంగన్వాడి కేంద్రం -1లో అన్న ప్రాసన




**మాడ్గులపల్లి, మేజర్ న్యూస్:** ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని మాడ్గుల పల్లి మండలంఆగామోత్కూర్ సెక్టర్ తోపుచర్ల గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-1లో అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా గ్రామపంచాయతీ సర్పంచ్ నన్నేబోయిన పార్వతమ్మ 6 నెలల చిన్నారి వల్లపుదాసు ఇషాగౌతమ్ కు అన్నప్రాసన వేడుకను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రాథమికఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, అంగన్వాడి టీచర్ చంద్రకళ, ఆశా వర్కర్ కేసాని జయమ్మ, వల్లపుదాసు ఎల్లమ్మ,మీనాక్షి, ఝాన్సీ, నూకపంగా వీరమ్మ, తోపాటు అంగన్వాడి చిన్నారులు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఔరవాణి చెరువు నింపితే రైతులందరికీ మేలు :ముప్పిడి మారయ్య

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** సోమవారం నార్కట్ పల్లి మండలం లోని ఔరవాణి గ్రామం లో ఉన్నటు వంటి చెరువును సామాజిక ఉద్యమ కారుడు ముప్పిడి మారయ్య పరిశీలిం చారు. అనంతరం పత్రికా విలేకరుల తో ముప్పిడి మారయ్య మాట్లాడుతూ ఔరవాణి చెరువు నిండితే గ్రామంలో ఉన్నటువంటి రైతులకు మేలు జరుగు తుందని అందుకు గ్రామ రైతులు పుర: ప్రముఖులు ప్రజాస్వామ్య వాదులం దరూ సహకరించాలని రైతులందరూ బాగుపడాలంటే ఏ విధంగానైనా చెరువులో నీళ్లు తేవాలని ఆయన గ్రామ ప్రజల్ని సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లను కోరారు. అదేవిధంగా మన నియోజకవర్గ ఎమ్మెల్యే వేము ల వీరేశం, మంత్రి కోమటరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో కాంట్రాక్టర్గాని, ఏడి గాని మీ అందరి సహకారంతో ఈనెల 10, 11వ తేదీ తారీకు నాడు కాలువ తీసి ప్రారంభించాలని మంచి ఆలోచనతో ముందడుగు వేయాలని కోరారు. ఎన్నికలు ఒకటే ప్రామాణికం కాదని ఎన్నికలలో ఓడిపోయిన వ్యక్తి కాలువలను పూడ్చడానికి కుట్ర చేస్తున్నాడని చెరువులోకి వచ్చే నీరును రానివ్వకుండా కాలువలను పూడ్చడం జరిగిందని అలాంటి కుట్రలు కుతంత్రాలు పెట్టుకోకుండా గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అందుకు గ్రామంలో ఉన్న ప్రజలందరూ సహకరించాలని ఆయన అన్నారు

## కామ్రేడ్ ధనియాకుల గురవయ్య వర్ధంతిని జయప్రదం చేయాలి



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్:** సిపిఎం సూర్యాపేట తుంగతుర్తి ఉమ్మడి డివిజన్ల కార్యదర్శి కామ్రేడ్ ధనియాకుల గురవయ్య 27వ వర్ధంతిని ఫిబ్రవరి 11వ తేథి బుధవారం రోజున మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సిపిఎం శ్రేణులు నిర్వహించాలని సిపి ఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు పార్టీ కార్యకర్తలకు పిలుపుని చ్చారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి జరి పిన కామ్రేడ్ గురువయ్య ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలి చా డని ఆయన తెలిపారు. తన జీవితాంతం పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసి పేద ప్రజలకు ఇళ్ళు, ఇండ్ల స్థలాలు అందించిన మహా యో ధుడు గురువయ్య అన్నారు. దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా నిలచి కుల వివక్షతను వ్యతిరేకిస్తూ సమ సమాజ స్థాపన కోసం గురువయ్య నిరంతరం కృషి చేశాడు అన్నారు. నాగులపాటి అన్నారశీ మరియ పెన్ పహాడ్ మండలంలో సిపిఎం ఎదుగుదల,సార్వత్రిక ఎన్నికల్లో సిపిఎం పార్టీ ప్రజాప్రతినిధుల గెలుపులను ఓర్వలేని నరహంతకు ముఠా దారి కాచి 1999... ఫిబ్రవరి 11న నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం పాటుపడే ప్రజా నాయకుడిని సూర్యాపేట లో అత్యంత దారుణంగా హతమార్చారన్నారు. గురువయ్య ను హతమార్చి 27 సంవత్సరాలు గడుస్తున్నా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశాడని ఆయన అన్నారు. ఫిబ్రవరి 11న ధనియాకుల గురుయ్య ను స్మరిస్తూ మండల వ్యాప్తంగా వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు.

## మహిళా సంఘాలను బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

### బీరెల్లిగూడెం సర్పంచ్ దాసరి గోవర్ధన్ యాదవ్



మునుగోడు,మేజర్ న్యూస్: మహిళా సంఘాలను బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని బీరెల్లిగూడెం సర్పంచ్ దాసరి గోవర్ధన్ యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని బీరెల్లిగూడెం గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో మంజూరైన మహిళా సమైక్య సంఘ బంధం భవనానికి పాలకవర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంఘం బంధం భవనంలో మహిళలు సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, వారికి అవసరమైన సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ దోటి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామ శాఖ దాసరి సత్యనారాయణ, మహిళా సంఘం అధ్యక్షురాలు దాసరి ఊర్మిళ, విఓఏ వసంత, పాలకవర్గ సభ్యులు దాసరి మహారాజ్, వెంపాల మల్లేష్, దాసరి రమ్య రాంబాబు, గ్రామ పెద్దలు బూడిద లింగస్వామి, వెంపాల లింగస్వామి, దాసరి వెంకన్న, బొల్లం అశోక్, బెల్లం నరసింహ మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మండలం పెదకాపర్తి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మంగళవారం జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ తో కలిసి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి విపి గౌతమ్ సందర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వద్దకు వెళ్లి గృహాలను పరిశీలిస్తూ లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ఎస్ సి కాలనీలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరై ఇంకా నిర్మాణం మెదలు పెట్టని లబ్ధిదారుల తో మాట్లాడి, ఇళ్ల నిర్మాణం ప్రారంభించకపోవడానికి గల కారణాలు తెలుసుకున్నారు.మార్చి చివరినాటికి రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్వీ జయలక్ష్మి పెద్దకాపర్తి గ్రామ సర్పంచ్ కాటశీ వెంకటేశం, ఉపసర్పంచ్ సైదులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలకు టేకులసోమారం విద్యార్థి ఎంపిక



**వలిగొండ, మేజర్ న్యూస్:** భువనగిరి సోషల్ వెల్ఫేర్ స్కూల్లో సోమవారం జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలలో కే.అభిలాష్ బాలుర వాలీబాల్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగిందని జిల్లా స్థాయి అథ్లెటిక్స్ జూనియర్ విభాగంలో లాంగ్ జంప్ లో పి.కిరణ్ కుమార్ ద్వితీయ స్థానం, షాట్ పుట్ లో కే.అభిలాష్ తృతీయ స్థానం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ.కనకదుర్గ ఫిజికల్ డైరెక్టర్ ఎక్కలదేవి మల్లేశం తెలిపారు. జిల్లా స్థాయి సీఎం కప్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గ్రామ సర్పంచ్ పడమటి మమతనరేదర్ రెడ్డి పాఠశాల చైర్మెన్ చేగురి పద్మమ్మ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# గాంధీ సిద్ధాంతాలకు పాతర.. గాంధీ నోటు జాతర

### పురపాలక సంఘం ఎన్నికల్లో నోట్ల కట్టలిచ్చే నాయకులదే హవా

### కనిపించని ఓటర్ చైతన్య కార్యక్రమాల జాడ



**పాలకీడు, మేజర్ న్యూస్:** ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే ఎన్నుకునే ప్రభుత్వ విధానాన్ని ప్రజాస్వామ్యం అంటారనే  సిద్ధాంతం మసకబారుతుంది. సిద్ధాంతం కాదు గాంధీ బొమ్మ ఉన్న నోటు అంటూ గాంధీజీ సిద్ధాంతాన్ని పాతర  పెడుతున్నారు.పురపాలక సంఘం ఎన్నికల్లో నోట్ల జాతర మొదలైంది. సమాజంలో ప్రతి ఒక్కరూ సమానులే స్వాతంత్ర దేశంలో అందరికీ రాజకీయ స్వేచ్ఛ సమానత్వం హక్కులు ఉన్నాయి అని తెలిపి సామాన్యుడి చేతిలోని వజ్రాయుధం వంటి ఓటు హక్కు రాజకీయ నాయకుల చేతిలోకి వెళ్లి ప్రలోభాలకు బానిసైపోతుంది. ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నది రాజకీయ నాయకులే కాదు నాయకుల కింద కీళ్ల బొమ్మలుగా ఉండే వారు కూడా ఇందులో ముఖ్య వ్యక్తులు అంటున్నారు. సామాజిక కార్యకర్తలు బడా నాయకుల కింద బానిసలుగా ఉండడమే కాకుండా ప్రజలను చుట్టూ ఉండే వారిని కూడా ఎన్నికలలో  ఓటును అమ్ముకునేలా ప్రలోభాలకు గురిచేస్తూ  సామాన్య ప్రజలను సైతం బానిసలుగా తయారు చేస్తున్నారు. అనేది నిప్పులాంటి నిజం అంటున్నారు సామాజిక నిపుణులు. టోటల్ లీడర్లు పప్పం కడుక్కోవడానికి ప్రజల స్వేచ్ఛను హరిస్తున్నారు.  సమాజంలో పేరు డబ్బు కోసం ఓటు అమ్ముకొని కాలం వల్ల తీసే వారిని సొంత భావ ప్రకటన వ్యక్తిత్వం స్వాతంత్రం ఉండదు అనే అది వాస్తవం. అంటరాని వారి కన్ను ఓటును అమ్ముకొని బానిసలుగా ఉండడమే హీనం అనేది ప్రతి ఒక్క ఓటరు తెలుసుకోవాలి.

నిరక్షరాశులకు ప్రజలకు యువతకు పూర్తిస్థాయిలో ఓటుకు ఉన్న విలువ ప్రజాస్వామ్య సిద్ధాంతాలు పాలకులు ఎంచుకునే విధానాన్ని చెప్పటంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు అనేది నగ్నసత్యం ప్రకృతి విపత్తు వచ్చే ముందు ప్రభుత్వం ప్రమాద హెచ్చరికలు జారీ చేసినట్టే ఎన్నికలకు ముందు ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని ఓటు హక్కుకు  ఉన్న విలువను ప్రజలకు తెలియజేస్తూ ప్రజాస్వామ్య దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది. నాయకుల హడావుడిలో చోటా లీడర్లు గ్రూపులు తయారు చేసి దావతులు ఏర్పాటు చేసి మరుసటి రోజు పార్టీ కండువా కప్పి పార్టీ మారుస్తూ విలువలు లేని రాజకీయం చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

**ఓటు హక్కుకు ఉన్న  అవశ్యకతను  ప్రాధాన్యత ఏది..**

మరొక రకం ప్రచారం మా అభ్యర్థి ఓటు వేసి గెలిపిస్తే ప్రభుత్వ పథకాలు మీ ఇంటి ముందు పెడతా నీకు తగు న్యాయం చేస్తా అంటూ ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసి ప్రజాస్వామ్య వ్యవస్థను కుక్క టి వేళ్ళతో పీకేస్తున్నారు. ప్రభుత్వం ఓటరు చైతన్య కార్యక్రమం పూర్తిస్థాయిలో చేపట్టలేదు అనేది నిజం అంటున్నారు ప్రజలు. అప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం ఓటు చిత్రం ఓటు హక్కుకు ఉన్న గొప్పతనమును ప్రాధాన్యత గురించి భవిష్యత్తులోనైనా ప్రజలకు తెలిపి ఓటర్లను చైతన్యవంతులుగా చేయాలని మేధావులు సామాజిక కార్యకర్తలు కోరుకుంటున్నారు.

# చదువు తరగని గని:చేల్లం. పాండురంగారావు

**చింతపల్లి, మేజర్ న్యూస్:**



చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల పరీక్షల కోసం రూపొందించిన స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ చేల్లం. పాండురంగారావు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో చదవాలని చదువు తరగని గని అని చెడు వ్యసనాలకు బానిస కాకుండా కష్టపడి ఇష్టంగా చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని ,చదువుకు పేద ధనిక బేధం ఉండదని జ్ఞానం అందరి సొత్తని దానిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పి ఆర్ ఆర్ ఫౌండేషన్ అందించే మెటీరియల్ ను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. .2021లో గణిత శాస్త్రంతో మొదలైన ఫౌండేషన్ నేడు నాలుగు సభ్యులతో ఐదు జిల్లాలలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రాష్ట్రస్థాయి విషయ నిపుణులచే రూపొందించబడిన మెటీరియల్ అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యం చేరాలంటే పదవ తరగతి నుండి ఒక లక్షయంతో ముందుకు సాగితే భవిష్యత్తు ఆనందమయంగా ఉంటుందని బాబాసాహెబ్ అంబేద్కర్ సావిత్రిబాయి పూలే అబ్దుల్ కలాం భగత్ సింగ్ లో స్ఫూర్తి నింపుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఇచ్చే ఫలితాలు ఫౌండేషన్ నిర్వహించే దోహదపడతాయని లుక్ కల్చర్ తగ్గించుకొని విద్యార్థులు బుక్ కల్చర్ అలవాటు చేసుకోవాలని పదిమందితో సమానం కాకుండా పది మందిలో మనకంటూ ప్రత్యేక స్థానం ఉండే విధంగా విద్యార్థులు జీవితాన్ని మర్చిపోవాలని ఆయన అన్నారు .అనంతరం పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం. పాండురంగారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూములను సర్వే చేయించాలి



**మునగాల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో ప్రభుత్వ భూములు సర్వే చేయించి హద్దురాళ్ళను ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కార్యాల యంలో తహసిల్దార్ సరిత కు మంగళవారం వినతి పత్రం అందజేసిన వేమూరి సత్యనారాయణ, గ్రామంలో ప్రభుత్వం నిర్మించే భవనాలకు అవసరమైన స్థలాలను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించినట్లు సత్యనారాయణ తెలిపారు, ఈ సందర్భంగా తాసిల్దార్ సానుకూలంగా స్పందించి త్వరలో సర్వే చేస్తామని  హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం



**చిట్యాల, మేజర్ న్యూస్:**చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. 12 వార్డుల్లోని 24 పోలింగ్ కేంద్రాల్లో రేపు ఉదయం 7 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ జరగనుంది. ఇందుకోసం 120 మంది సిబ్బందిని అధికారులు నియమించారు. వీరు డిఆర్సి నుండి సామాగ్రితో కేంద్రాలకు చేరుకున్నారు. స్థానిక హైస్కూల్లో మోడల్ పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేశారు.

## ఫోన్లో వివరాలు చెబితే బ్యాంక్ ఖాతా ఖాళీ



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** బ్యాంకు అధికారులు ఖాతాదారులకు ఫోన్ చేసి ఖాతాకు సంబంధించిన వివరాలు అడగరని శివన్నగూడ యూనియన్ బ్యాంక్ మేనేజర్ విజయసింహారెడ్డి అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీలో స్థానిక సర్పంచ్ కల్లెట్ల లింగయ్య అధ్యక్షతన యూనియన్ బ్యాంక్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు.  బ్యాంకు ఖాతా, ఏటీఎం పిన్ను ఎవరికి చెప్పొద్దని ఈ సందర్భంగా సూచించారు.  బ్యాంక్ క్రాప్  లోన్ , ప్రధాని జనజీవన గురించి బ్యాంకు మేనేజర్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రిషికేష్ ,అసిస్టెంట్ మేనేజర్ రిషిత , స్పెషల్ అసిస్టెంట్ నరేష్ ,సార్ అలాగే మన సర్పంచ్ కల్లెట్ట లింగయ్య , తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు.  మర్రిగూడ మండల కేంద్రంలో  మండల కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం మాట్లాడారు.దేశంలో మూడోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం కి వచ్చి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు.  29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకురావడం విద్యుత్ సవరణ చట్టం విత్తన బిల్లు ఉపసంహరించుకోవాలనిఆయన డిమాండ్ చేశారు.దేశ నలుమూలల నుంచి కార్మికులు కర్షకులు మహిళలుమేధావులు యువత విద్యార్థులు అందరూ ఏకమై సమ్మె సైరన్ కు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో నక్క నరసింహ, రామావత్ రాజు నాయక్, లింగయ్య, రామచంద్రం, రాములు, మహేష్ , నరసింహ  వెంకటయ్య , లక్ష్మీకాంత్ ,ఆవుల ముత్తయ్య, ఎడ్ల జంగయ్య , అరవిందు బొల్లెపల్లి మల్లయ్య పాల్గొన్నారు.

## జాతీయ అవార్డుకు ఎంపిక



**గుండాల, మేజర్ న్యూస్:** వివిధ రంగాల్లో ప్రతిభావంతులైన వారికి తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి టీఆర్ వి ఎస్, అయాన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ అవార్డుల ప్ర దనోత్సవం లో భాగంగా ఉత్తమ సామాజిక సేవ2026 అవార్డును టీఆర్ వి ఎ స్ 4వ వార్షికోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం తుర్కలశాపురం గ్రామానికి చెందిన ప్రముఖ కవి, జవ్వాజి మహేందర్ కు మహాత్మా గాంధీ జాతీయ ఉత్తమ సేవ అవార్డును రవీంద్రభారతిలో ప్రముఖ సినీ నటులు శ్రీనివాస్ చే అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో  ప్రముఖ గాయకులు నల్గొండ గద్దర్( నర్సన్న) , వరల్డ్ రికార్డ్ బ్లడ్  బ్లడ్ డోనర్ రేగుంట బాల మహేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు వీరబోయిన రజిత మన ఫౌండేషన్ అధినేత ఎస్ కావేరి టిఆర్విఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మున్నా, సంస్థ అధ్యక్షులు షేక్ నహీం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరతగతిన పూర్తి చేయాలి

## రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సెక్రెటరీ వి.పి గౌతమ్



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సెక్రెటరీ వి .పి. గౌతమ్ అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ఇప్పటికే ప్రారంభమైన ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి వెంటనే హ్యాండోవర్ చేయాలని, ఇంకా స్టార్ట్ కాని ఇళ్లను ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రారంభించాలని ఆదేశించారు.అలాగే టు బీహెచ్కే గృహ సముదాయాల్లో కరెంటు, తాగునీరు, డ్రైనేజీ, అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్స్ వంటి కనీస మౌలిక సదుపాయాలు పూర్తిగా కల్పించిన తర్వాతే లబ్ధిదారులకు అప్పగించాలన్నారులబ్ధిదారులు ఇళ్లలోకి వెళ్లే రోజే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పనులను నిత్యం పర్యవేక్షిస్తూ, సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించేలా చొరవ చూపాలని తెలిపారుఏఈలు, డీఈలు పూర్తి బాధ్యతతో పనిచేస్తేనే పథకాలు లక్ష్యాన్ని చేరుకుంటాయని, లబ్ధిదారుల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, డి ఈ లు , ఏఈలు పాల్గొన్నారు.అంతకు ముందు ఆయన జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్తో కలిసి నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యా లయం వెనక గొల్లగూడెం వద్ద ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు.

# మున్సిపల్ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలి

## మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మున్సిపల్ఎన్నికలనునిష్పక్షపాతంగా నిర్వహిం చాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కోరారు. మంగళవారం మిర్యాలగూడమున్సిపాలిటీలోని 48 వార్డుల 144పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్తున్న ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్,ఆథర్ పోలింగ్ ఆఫీసర్స్ నుద్దేశించి ఆయన మాట్లాడుతూ శాంతి యుత వాతావరణంలో సమన్వయంతో పోలింగ్ నిర్వహించాలని ఆయన కోరారు. పోలింగ్ కేంద్రంలో ఎవరితోనూ వాగ్వివాదానికి దిగ వద్దని ఆయన హితవు చేశారు. ఎవరైనా ఏమైనా సృష్టించిడానికి యత్నస్తే చట్టపర చర్యలుతీసుకునేందుకుపోలిస్,యంత్రాంగముంటుందని ఆయన అన్నారు. మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికలలో 93,020ఓటర్లు ఫోటో హక్కును వినియో గించుకునేందుకు గాను 144 పోలింగ్ కేంద్రాలు, పిఓలు 144, ఎపిఓలు 144, అదర్ పోలింగ్ ఆఫీసర్లు 432మంది, రిజర్వులో 58 మందిని నియమించామని కమీషనర్ జి.శ్రీనివాస్ తెలిపారు.ఈ సమావేశంలో మిర్యాలగూడ తహసీల్దార్ పి. శ్రీనివాస్, ఎంపిడిఓలు ఎం. శేషగిరిశర్మ, వంశీధర్, మాస్టర్ ట్రైనర్స్ బాలు, గుడిపాటి కోటయ్య పాల్గొన్నారు.

# ఎన్నికల బందోబస్తు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి:ఎస్పీ నరసింహ



**సూర్యాపేట క్రైమ్, మేజర్ న్యూస్:**జిల్లాలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా . పట్టణంలోని త్రివేణి పంక్షన్ హాల్ నందు. ఎస్పీ నర సింహ ఐపిఎస్ మాట్లాడుతూ. ఎన్నికల విధులు నిర్వహణపై పోలీసు సిబ్బందికి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది ఎన్నికలసందర్భంగా శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని ఎస్పీ తెలిపినారు. బందోబస్తు విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, క్రమశిక్షణతో ,అంకిత భావంతో బాధ్యతలను నిర్వర్తించాలని ఎస్పీ స్పష్టం చేశారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులను ప్రాంతాలను,వదలవద్దు అని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటం ్లను క్రమపద్ధతిలో ఉంచాలి, అనుమతిలేని వ్యక్తులను ఓటరు కానీ వారిని పరిసర ప్రాంతానికి,100 మీటర్ల దూరంలో ఉంచి ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలి .ఓటర్లు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు ఏమైనా, వెంట తెస్తున్నారా. అనేదానిపై నిఘా ఉంచాలి . ఎన్నికల సామాగ్రి తరలించడంలో రూట్ మొబైల్ పోలీసు సిబ్బంది విధులు ముఖ్యమైనవి .అని ఎస్పీ నరసింహ అన్నారు .ఎన్నికల సామాగ్రికి పూర్తి భద్రత కల్పిస్తూ పోలింగ్ సామ గ్రిని పోలింగ్ బూత్ లకు చేర్చడం, స్ట్రాంగ్ రూమ్ లకు తరలించడంలో అప్రమత్తంగా పని చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న, ఇబ్బందులు వచ్చినా, ఎవరైనా గొడవలు పడినా, గుంపులుగా చేరినా సంభందిత స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బందికి, రూట్ మొబైల్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలి అని ఎస్పీ అన్నారు.ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీ సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల భద్రత అనేది మనందరి సమష్టి బాధ్యత అని, దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ నరసింహ ఐపీఎస్ కోరారు. ఈ సమావేశం నందు ఎస్పీ నరసింహ ఐపీఎస్ వెంట అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్నకుమార్, జ× లు వెంకటయ్య, రాజశేఖర్, రామారావు, శివకుమార్, ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లు, ఏఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలి



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని సత్య గార్డెన్ ఫంక్షన్ హాల్లోఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కర్ల రాజేష్ కుటుం బం న్యాయం జరగాలని కర్ల రాజేష్ లాకప్ డెత్ కు కారణమైన పోలీసులపై అధికారులపై చర్య తీసుకోని డిమాండ్ చేస్తూ సంతాప సభ నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి లుగా సామాజిక పరివర్తకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూకోదాడ లో జరిగిన కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి చాలా బాధాకరమని, పోలీసులు ఏ తప్పు చేయకపోతే కర్ల రాజేష్ రి పోస్ట్ మార్టం ఎందుకు చేయించడం లేదు? రాజేష్ ని చిత్రహింసలు పెట్టి లాక్ డెత్ చేసింది చిలు కూరు ఎస్సై సురేష్ రెడ్డి ,పోస్టుమార్టం చేసింది లక్ష్మి కాంత్ రెడ్డి, ఫోటోగ్రఫీ చేసింది రామకృష్ణారెడ్డి, ఇలా తప్పుల మీద తప్పులు చేస్తూ దళిత యువ కుడ్ని పొట్టన పెట్టుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటన జరగకుండా పోలీసుల పైన మరియు అధికారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేకుంటే భవిష్యత్తులో తగిన రాజకీయ మూల్యం చెల్లించక తప్పదని మండిపడ్డారు. కర్ల రాజేష్ లాకప్ డెత్ లో అనేక సాక్షాధారాలు ఉన్న నిందితుడైన ఎస్ఐ సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా కాపాడుతున్నారని బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. నీ సంతాన సభ కు ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు కొండేటి గోపి మాదిగ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు టిఆం ్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగిరి యుగంధర్, సిపిఎం పార్టీ మండల నాయకులు రణపం గా కృష్ణ, బహుజన సమాజ పార్టీ మండల నాయకులు శ్రావణ్ కుమార్ పూలే, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, మండల ఇన్చార్జి రంగా ెడ్డి జిల్లా అధ్యక్షులు పెన్సోల్ల నరసింహ మాదిగ కో ఇన్చార్జి బైరుపాక శివకుమార్ మహేందర్ మాదిగ, మం డల ఎమ్మెస్పీ అధ్యక్షులు గుగ్గిళ్ళ శాంసన్ మాదిగ, నాయకులు కొండమీద గోపి మాదిగ, పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న గుర్రంపోడ్ 108 సిబ్బంది




**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే కాకుండా, వారి సొమ్మును భద్రంగా అప్పగించి గుర్రంపోడ్ 108 సిబ్బంది తమ నిజాయితీని చాటుకున్నారు. వివరాల్లోకివెళ్తే.. హైదరాబాద్ ఉప్పల్లో నివాసముంటున్న ఓర్సు రాంబాబు, నాగమణి దంపతులు పని నిమిత్తం అంగడిపేట నుంచి కురం పెళ్లికి కారులో బయలుదేరారు. జూనూతుల స్టేజి సమీపంలో వారు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న వేప చెట్టును బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో దంపతులిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న గుర్రంపోడు అత్యవసర వాహన వైద్య సహాయకుడు వెలుగు సత్యనారాయణ, చాలకుడు మారేపల్లి వెంకటేశ్వర్లు తక్షణమే ఘటనాస్థలికి చేరుకున్నారు. గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందిస్తూనే, మెరుగైన వైద్యం కోసం దేవరకొండ ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు.అయితే,ప్రమాద సమయంలో వాహనంలో ఉన్న రూ. 1,50,000 నగదును గమనించిన సిబ్బంది, ఆ మొత్తాన్ని భద్రపరిచారు. వైద్యశాలకు చేరుకున్నాక బాధితుల బంధువైన అంజికి ఆ నగదును అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.

# మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

## 48వార్డులు పోటీలో 193 మంది అభ్యర్థులు

**మిర్యాలగూడ మేజర్ న్యూస్:** మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికలనిర్వహణకు అధికారులు పూర్తి స్థాయిలో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. మొత్తం48వార్డులకుఎన్నికలు జరుగుతుండగా 193 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఓటర్ల సౌకర్యం కోసం 144 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఎన్నికల అధికారుల 835మంది అధికార, సిబ్బందికి ఎన్నికల విధులుకేటాయించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలమైదానం లో డీఆర్సీ కేంద్రం ఏర్పాటు చేయగా మంగళవారం మధ్యాహ్నం తర్వాత ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లు ఎన్నికల సామాగ్రితో సహా తరలి వెళ్లారు. డిఆర్సికేంద్రాన్నిమిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి సందర్శిం చి అధికార సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలన్నారు. ఎన్నికల అబ్జర్వర్ జి రమేష్ మిర్యాల గూడ డీఎస్సీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల జిల్లా సహాయ అధికారి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డి ఈ వెంకన్న తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్వో జ్ఞానేశ్వరి, టీఎంసీ బక్కయ్య, రాష్ట్ర మాస్టర్ ట్రైనర్ బాలునాయక్ జిల్లా మాస్టర్ ట్రైనర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య యాదవ్, మతిన్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి..**

మిర్యాలగూడ పట్టణంలోని 48 వార్డులలో ఉన్న ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఎన్నికల జిల్లా సహాయ అధికారి మున్సిపల్ కమిషనర్ జె శ్రీనివాస్ కోరారు. గత ఎన్నికల్లో 89 శాతం పోలింగ్ నమోదయిందని 95 శాతం పైగా పోలింగ్ నమోదు కావాలన్నారు.